



మాట్లాడుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు

పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా - కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్‌పై సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, అధికారులు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పారిశుధ్యానికి సంబంధించి గతంలో చెత్త సేకరణ విధానం అమలు చేస్తున్న ఏజెన్సీ ముందుకు రాలేదని, మున్సిపల్ కమిషనర్ కలెక్టర్‌కు వివరించగా, నగరంలో చెత్త సేకరణకు ప్రత్యామ్నాయ విధానాన్ని అమలు చేసేలా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు చేయాలని కోరుతామన్నారు. దీంతో పాటు గతంలో చెత్త సేకరణ చేసే 91 మంది ఆటో డ్రైవర్లకు లోన్ ద్వారా ఆటో లు ఇప్పించే విధంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌తో మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. తద్వారా వారికి ఉపాధి అవకాశం కల్పించడంతో పాటు నగరంలో పారిశుధ్యం కూడా మెరుగవుతుందన్నారు. నగరంలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా అమలు చేస్తేనే మంచి పేరు వస్తుందన్నారు. జనరల్ ఫండ్స్, నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం, స్మార్ట్ సిటీ కార్పొరేషన్, ఐఐటి డిఎమ్, అమృత్ పథకాల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా డ్రోన్ ల ద్వారా హంద్రీ నదిలో తదితర ప్రదేశాల్లో మలేరియా ఆయిల్ స్ప్రే చేయించడం క్రమం తప్పకుండా చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. .కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఎంహెచ్ఓ విశ్వేశ్వర రెడ్డి, సిటీ ప్లానర్, ఏఇలు , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి

- జిజిహెచ్ హెచ్ఒడిలతో సూపరింటెండెంట్ సమీక్ష

ప్రజాశక్తి - కర్నూలు హాస్పటల్

వైద్యులు సమమ పాలన పాటించి పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ సర్వజన వైద్యశాఖ పర్యవేక్షకులు డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఆదేశించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాలులో వివిధ విభాగాల హెచ్ఒడిలతో మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఐవిఆర్ఎస్, ఎన్‌టిఆర్ వైద్యసేవ , ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించిన పెంచిన నెల వారి కేసులను వారికి ఇచ్చిన టార్గెట్లను అధిగమించి వాటికను గుణంగా సేవలను ఇంప్రూవ్ చేసుకోవాలని హెచ్ఒడిలకు సూచించారు. ఈ హాస్పిటల్ లో అన్ని విభాగాల పనుల పురోగతికి పూర్తిస్థాయిలో సమీక్షిస్తున్నామన్నారు. ఒపి, ఐపి, డిశ్చార్జ్ అన్ని డేటాను ఈ హాస్పిటల్‌లో ఇంప్లిమెంటేషన్ , మానిటరింగ్ చేయాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు , వైద్య సిబ్బంది పేషంట్స్ కు అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించా లని హెచ్ఒడిలను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేని వారిపై చర్యలు తీసుకుంటా మన్నారు. ఆస్పత్రిలో క్యూ ఆర్ కోడ్ లు ఒపి మరియు ఐపి భాగాలలో అందు బాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆస్పత్రిలో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై వాటికి సంబంధించిన పీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ లో నమోదు అయ్యే విధంగా పేషెంట్లకు అవగాహన ఇవ్వాలని అన్నారు. క్యాజువాలిటి పేషంట్లకు ఇమ్మీడియట్ గా అడ్మిషన్ అయ్యే విధంగా చూసుకుని వారికి ఆయా విభాగాలకు షిఫ్ట్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ సీతారామయ్య, హెచ్ఒడిలు వైద్యులు హరి చరణ్, శ్రీనివాసులు, లక్ష్మీబాయి, మాధవి శ్యామల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డాక్టర్ శివబాల నగాంజన్, డాక్టర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు రోలర్‌తో సైలెన్సర్ల ధ్వంసం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ భారీ శబ్దాలు వచ్చే సైలెన్సర్లపై చర్యలు తీసుకున్నారు. పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద 120 బైక్ సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్పి స్వయంగా జెండా ఊపి ప్రారంభించారు. అంతేకాకుండా, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులకు టోపీలు, కూలింగ్ గ్లాసెస్ అందించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఉపయోగపడే మూవబుల్ బారికేడ్స్‌ను కెనరా బ్యాంకు వారు అందజేశారు. ఈ సహకారానికి గుర్తుగా మెడికవర్ హాస్పిటల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఖాదర్‌బాషకు, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్‌కు ఎస్పి జ్ఞాపికలు అందజేశారు.

ఎస్పి మీడియాతో మాట్లాడుతూ కర్నూలు నగరంలో కొందరు యువకులు తమ ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు అమర్చుకుని డ్రైవ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 80 డెసిబల్స్ కంటే ఎక్కువ శబ్దం చేస్తున్న 120 సైలెన్సర్లను సీజ్ చేశామన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే వాహన దారులకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అధిక శబ్దాల వల్ల వృద్ధులు, రోగులు, పిల్లలపై తీవ్ర ప్రభావం ఉంటుందని, డిజెలు అధిక శబ్దం వల్ల గుండెపోటుతో మరణించిన సంఘటనలు కూడా చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక శబ్దం చేసే సైలెన్సర్లు విక్రయించే షాపుల యజమానులపై, వాటిని బిగించే మెకానిక్‌లపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పి జె.బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మున్సురుద్దీన్, వన్‌టౌన్ సిఐ రామయ్యానాయుడు, టూటౌన్ సీఐ నాగరాజారావు, ఆర్ఐ నారాయణ, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ హుస్సేన్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



సైలెన్సర్లను ధ్వంసం చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్పి

వృత్తి విద్యా కోర్సులకు ఆదరణ

- రాష్ట్రంలోనే రెండో స్థానంలో వృత్తి విద్యా కళాశాల
- ఉత్తమ బోధనా పద్ధతులు అమలు
- కోర్స్ పూర్తిగా గానే ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సులకు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున ఆదరణ పెరుగుతుంది. వృత్తి విద్య కోర్సు పూర్తి కాగానే విద్యార్థులకు ఆయా రంగాల్లో పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. కర్నూలులోని ఒకేషనల్ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయిలోనే ఇంటర్ ఫలితాల్లో రెండవ స్థానంలో నిలవడం అభినందనీయం. ఇక్కడ విద్యార్థులకు ఉత్తమ బోధన పద్ధతులను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అమలు చేస్తున్నారు.

కర్నూలు నగరంలోని స్థానిక బికాంప్ ఒకేషనల్ జూనియర్ కళాశాల వృత్తి విద్య కోర్సులకు కేంద్ర బిందువుగా మారింది. ఇక్కడ దాదాపుగా ఎనిమిది రకాల వృత్తి విద్య కోర్సులను విద్యార్థులకు బోధిస్తున్నారు. అందులో అకౌంటింగ్ అండ్ టాక్సేషన్, ఆఫీసు అసిస్టెంట్‌షిప్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, కమర్షియల్ గవర్నమెంట్ టెక్నాలజీ, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఎంపిహెచ్‌డబ్ల్యు ఎఫ్ తదితర కోర్సులను ఈ కళాశాలలో విద్యార్థులకు బోధన చేస్తుస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం కళాశాలలో దాదాపుగా ఇంటర్మీడియట్ ఫలితాలలో 82.08 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే రెండవ కళాశాలగా గుర్తింపు పొందింది. దాదాపుగా ఈ కళాశాలలో 500 మందికి పైగా విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొందడం జరిగింది. ఇక్కడ విద్యార్థులకు బోధనతో పాటు శిక్షణ నైపుణ్యాలకు సంబంధించి కూడా ప్రత్యేకంగా అధ్యాపకులు తర్ఫీదు అందిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రథమ సంవత్సరంలో 238 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 173 మంది ఉత్తీర్ణులు కాగా 73 శాతం ఉత్తీర్ణత శాతం నమోదయింది. ద్వితీయ సంవత్సరంలో 179 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 145 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 81శాతం ఉత్తీర్ణత శాతం నమోదయింది.

కళాశాల ప్రిన్సిపల్ విశేష కృషి

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నాగ స్వామి నాయక్ కళాశాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. కళాశాలలో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడమే కాకుండా సామాజిక అంశాలపై కూడా విద్యార్థులను చైతన్య పరిచేందుకు ప్రతిజాతీయ నాయకులకు సంబంధించిన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. అనేక సంస్థల నుండి ఆయన అవార్డులను కూడా పొంది విద్యార్థులకు మరింత స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. కొత్తగా మరో మూడు కోర్సులను ప్రవేశపెట్టాలని ఉన్నతాధికారులకు నివేదించారు. అందులో డ్రోన్ టెక్నాలజీ, సోలార్ టెక్నాలజీ, ప్లాస్టిక్ వంటి వృత్తి శిక్షణ కోర్సులను కూడా ప్రవేశపెట్టాలని కోరారు.




వృత్తి విద్య కళాశాల

విద్యార్థులకు తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు

తమ కళాశాల పరిధిలో వృత్తి విద్య కోర్సులను పూర్తిచేసిన విద్యార్థులకు తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అనేక కంపెనీలు తమ కళాశాల విద్యార్థులను ప్రతి ఏడాది ఎంపిక చేసుకొని తీసుకువెళ్తున్నారు. కళాశాలకు ప్రత్యేకంగా వెబ్‌సైట్ కూడా రూపొందించాం. ఇక్కడ కోర్సు చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుతో పాటు హాస్టల్ సౌకర్యం కూడా ఉంది.

- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నాగ స్వామి నాయక్.



ఉపాధి హామీతో పండ్ల తోటల పెంపకం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు , పూల మొక్కల పెంపకానికి సహకారం అందిస్తామని ఎంపిడిఒ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఓర్వకల్లు మండలంలోని కాల్వ , గుడుంబా తండా గ్రామాల పరిధిలో పండ్ల తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీనివాసులు మాట్లాడుతూ 5 ఎకరాల్లోపు విస్తీర్ణం కలిగిన రైతులందరూ పండ్ల ,పూల తోటల పెంపకానికి అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సమావేశంలో ఎపిఒ మద్దేశ్వరమ్మ పంచాయతీ కార్యదర్శి మురళి, నరేష్ , ఉపాధి హామీ పథక సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

ప్రకతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రైతులు పంటలు సాగులో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఓర్వకల్లు ఎంపిడిఒ కార్యాలయం సమావేశ భవనంలో మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు వరలక్ష్మి ఎపిఎంఐపి పిడి ఉమాదేవి ఉద్యానవన శాఖ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోరుబావి కలిగిన రైతులు డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని పాటించాలన్నారు. ఉపాధి నిధులతో ఫారం ఫాన్స్ తవ్వకాలను చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డ్వామా అడిషనల్ పిడి మాధవి లత ఎపిసిఎన్ఎఫ్ డిపిఎం చంద్రశేఖర్, ఎఒ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు ఉచిత రెసిడెన్షియల్ విద్య

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

వావిలాల కృష్ణమూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6,7,8 తరగతులకు సంబంధించి బాలికలకు ఉచిత రెసిడెన్షియల్ విద్య అందించడం జరుగుతుందని ప్రిన్సిపల్ కళ్యాణదుర్గం స్వర్ణలత ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. సదరు తరగతుల్లో అడ్మిషన్ పొందేందుకు విద్యార్థులకు మే4 , 11, 18, 25 తేదీలలో (ఆదివారాలు) అర్హత ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం గ్రామీణ విద్యార్థులకు మాత్రమే ఉంటుందన్నారు. ఇతర వివరాలకు వావిలాల కృష్ణ మూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వివియస్ ఫంక్షన్ హాల్, గుత్తి పెట్రోల్ బంక్ దగ్గర, రామేశ్వర నగర్..కర్నూల్ 9848626114, 9493370002, 9000911477 సంప్రదించాలని పేర్కొన్నారు.

ఓర్వకల్ పారిశ్రామిక వాడకు రైల్వే లైన్

కేంద్ర రైల్వే మంత్రికి మంత్రి టిజి భరత్ వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఓర్వకల్ పారిశ్రామిక వాడకు రైల్వే లైన్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి టిజి.భరత్ కేంద్రం రైల్వే శాఖ మంత్రిని కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్ మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా మంత్రి టిజి. భరత్ పలు అంశాలపై రైల్వే మంత్రికి విన్నవించారు. ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వే స్టేషన్ నుండి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వే లైన్ అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కిలో మీటర్లు అభివృద్ధి చేయాలని కోరారు.



వినతి ఇస్తున్న మంత్రి టిజి భరత్

లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- మేడేను వాడవాడలా జరుపుకోవాలి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

మే ఒకటవ తేదీన జరగబోయే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని వాడ వాడలా కార్మికుల ఐక్య తకు నిదర్శనంగా ఎర్రజెండాలు ఎగరవేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకష్ణ, నగర కార్యదర్శి సిహెచ్.సాయి బాబా కోరారు. సుదీర్ఘ పోరాటం ద్వారా కార్మికుల ప్రాణత్యా గాలు తో 1886లో కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాలను, నేటి పాలకులు తిరిగి కుప్పకూల్చి బానిసత్వానికి నెట్టేసే విధంగా చేస్తున్నారన్నారు. కార్మిక హక్కులకు విగాథం కలిగిస్తు నేడు దేశంలో మోడి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని కట్టుబానిసలు గా మార్చే లేబరు కోడ్లను అమలు చేయాలని చూస్తుందన్నారు. వాటికి రద్దు చేసి, గతం లో సాధించుకున్న చట్టాలను, హక్కులను ఐక్యంగా పోరాడి కాపాడుకుంటాం, కార్మిక వర్గ ఐక్యత ఏమిటో చూపిస్తామనే పట్టుదల పతాకాల ఎగరవేత లలో కనిపించాలని వారు పిలుపునిచ్చారు.




మాట్లాడుతున్న పిఎస్ రాధాకృష్ణ

పోటీ పరీక్షల్లో సమయపాలన ముఖ్యం

- రిటైర్డ్ డిఇఇ పాండురంగరావు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పోటీ పరీక్షల్లో సమయపాలన ఖచ్చితత్వం ముఖ్యమని రిటైర్డ్‌డి ఇఇ పాండురంగ స్వామి తెలిపారు. కర్నూలు బిర్లా కాంపౌండ్‌లో గల శ్రీ ఈశ్వర ట్యుటోరియల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎపిఆర్‌జెసి పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ శిక్షణ శిఖరంలో ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నీట్ పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలంటే సమయపాలన ఖచ్చితత్వం ముఖ్యం అని తద్వారానే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు దిశ నుండి ఆరు సంవత్సరాలు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం సాధనకై నిరంతరం శ్రమించాలని అన్నారు. సంస్థ గౌరవ సలహాదారు డి ఈశ్వరయ్య మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య ద్వారా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో విస్తృతమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కేవలం పాలిటెక్నిక్ విద్య ద్వారానే రైల్వేలో జూనియర్ ఇంజనీర్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌లో జెఇ విద్యుత్తు పంపిణీ రహదారులు , భవనములు పంచాయితీరాజ్ నీటిపారుదల తదితర శాఖలలోనూ ఆటోమొబైల్ పవర్ ప్లాంట్ ఫార్మా కంపెనీలు ఎయిర్‌పోర్స్ మొదలగు రంగాల్లో డిప్లమా ఆధారంగానే ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు అనంతరం రిటైర్డ్ డిఇఇ పాండురంగ స్వామిని ఎస్‌టిబిసి కళాశాల ప్రిన్సిపల్ సునీత రోజ్‌ను అధ్యాపక బృందం మురళీకష్ణ దస్తగిరిని ఘనంగా సన్మానించారు.



సన్మానిస్తున్న దృశ్యం

వైద్య ఆరోగ్య శాఖ సిహెచ్‌ఒల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

వైద్య ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న సిహెచ్‌ఒల సమస్యలు పరిష్కరించాలని ఎపిఎంసిఎ ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కర్నూలు జిల్లా అధ్యక్షులు చందన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ కింద సిహెచ్‌ఒలుగా పని చేస్తూ గత 2 సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. దీనికి సమబంధించి మా న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎపిఎంసిఎ దశాల వారిగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఈనెల 24,25 తేదీలలో విజయవాడ నడిబొడ్డున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిహెచ్‌ఒలందరూ మహా ధర్నా చేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో జిల్లాలలో నిరవధిక సమ్మె చేపట్టమని తెలిపారు. ఆరు సంవత్సరాలు దాటిన సిహెచ్‌ఒలను క్రమంబద్ధి కరించాలి, ఎన్‌హెచ్ఎం లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23శాతం ఇంక్రిమెంట్, ప్రతి నెల శాలరీతో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని ప్రతి సంవత్సరం 5శాతం ఇంక్రిమెంట్‌తో పాటు ఆర్థికమైన , ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలని డిమాడ్ చేశారు. ఈ డిమాండ్ లను తీర్చే వరకు శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, ట్రెజర్ కార్తీక్ అండ్ డిస్ట్రిక్ట్ సిహెచ్‌ఒలు పాల్గొన్నారు.



మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న సిహెచ్‌ఒలు

కెవిఆర్ వైస్ ప్రిన్సిపల్‌కు ఘనంగా సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.దేవికరాణి ఉద్యోగ విరమణ కార్యక్రమం మంగళవారం కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లస్టర్ వర్సిటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు రిజిస్ట్రార్ కట్టవెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్య కుమార్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్‌ను ఘనంగా వారు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయకుమార్ నాయుడు, డాక్టర్ ఎం.పద్మావతి, డాక్టర్ జి. విజయలక్ష్మి, మణికంత, రాధారమణి, శ్రీనివాసులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



పశులు తాగునీటి తొట్టిలో ఈత కొడుతున్న పిల్లలు

ఈత కొలనుగా మారిన పశువుల తాగునీటి తొట్టి

- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలో ఇటీవల ఉపాధి నిధుల కింద పశువులకు దాహం తీర్చేందుకుపలు గ్రామాల్లో 16నీటి తొట్లు నిర్మించారు. సంబంధించిన అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా యనగండ్లలోని తొట్టి ఈత గాళ్ళకు ఈత కొలనుగా మారింది. ఒక్కో తొట్టికి సుమారు రూ 36 వేలు వెచ్చించి ప్రభుత్వం ఖర్చు చేసి నిర్మిస్తే ప్రారంభం కాక మునుపే బాలలకు, ఈత గాళ్ళకు అడ్డాగా మారింది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరేదెప్పుడు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. వేసవి కాలంలో మేత కోసం వెళ్లి వస్తున్న పశు వులకు, మూగ జీవాలకు దాహం తీర్చాలన్నా లక్ష్యంతో ఈ తాగునిటీ తొట్లు నిర్మాణాలకు ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కానీ పర్యవేక్షణ లేకుంటే మండలంలో అన్నీ చోట్ల ఇలా ఈత కొలనుగా మారాయి.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : విద్యార్థులకు కేవలం చదివే కాకుండా క్రీడా స్ఫూర్తిని కూడా పెంపొందించుకోవాలని వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు అన్నారు. మంగళవారం రాయలసీమ యూనివర్సిటీలో విద్యార్థులకు వీడుకోలు సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను విసి వెంకట బస్వరావ్ ప్రారంభించి మాట్లాడారు. వర్సిటీలో విద్యార్థులకు ఆటల పోటీలపై కూడా ఆసక్తి పెరిగేలా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఆటల పోటీల్లో పాల్గొనే వారికి ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిక్టర్ ఎన్‌టికె నాయక్ రిజిస్ట్రార్ బిఆర్ విజయ్ కుమార్ నాయుడు ప్రొఫెసర్లు భరత్ కుమార్, సుందర్ ఆనందపుచ్చా, విశ్వనాథరెడ్డి, వర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శివ కిషోర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మేడే ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జెండావిష్కరణలు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అడ్డాలలో ఘనంగా జరపాలని ఆటో కార్మికులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ ఆటో కార్మికులను కోరారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మేడేను కార్మికుల హక్కుల దినంగా పాటిస్తూ ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్మిక చట్టాల మార్పు, భారత న్యాయ సంహిత బిఎన్ఎస్ చట్టాన్ని కొత్తగా తీసుకొచ్చి డ్రైవర్లు ఏ చిన్న ప్రమాదం చేసినా రూ. లక్షలాది జరిమానాలు ,జైలు శిక్షలు వేసే చట్టాన్ని తెచ్చారని విమర్శించారు. దీనివల్ల ఏ చిన్న ప్రమాదం జరిగిన డ్రైవర్లు చాలా నష్టపోతారని అన్నారు. ఆటో కార్మికులందరూ మేడేను స్ఫూర్తిగా తీసుకొని రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. జండా ఆవిష్కరణ అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని కోరారు.

అస్తవ్యస్త రికార్డులపై డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల గురించి రికార్డులు సరిగా లేవని ఆయన నిర్లక్ష్య వైఖరి పై గ్రామ కార్యదర్శి మహేష్ పై డిఎల్‌పిఒ నూర్జహాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ విజయ కుమార్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల పై సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. అయితే ఆయన ఇచ్చిన సమాచారం తప్పుల తడకగా ఉందని జిల్లా కలెక్టర్ కు జిల్లా పంచాయతీ అధికారికి, సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టాలని డిఎల్‌పిఒను ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంగళవారం డిఎల్‌పిఒ నూర్జహాన్ సచి వాలయంలో విచారణ చేపట్టారు. గ్రామ పంచాయితీ నిధులను తప్పుదారి పట్టించి ఆర్థిక నేరాలకు పాల్పడినారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయ కుమార్ డిఎల్‌పిఒ నూర్జహాన్ దృష్టికి తీసుకొచ్చారు. 2019 నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి పనులపై ఒక్కొక్క రికార్డును పరిశీలించగా పంచాయతీ కార్యదర్శి మహేష్ ఇచ్చిన సమాచారం పై డిఎల్పి నూర్జహాన్ అసహనం వ్యక్తం చేశారు. విధులు పట్ల పంచాయతీ రికార్డులను సరిగా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సమాచారంలో కొన్నిచోట్ల ఒకే పనిని రెండుసార్లు నమోదు చేసినట్లు గుర్తించినట్లు ఆమె తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మహేష్ ను ఎందుకు ఒకే పనిని రెండుసార్లు నమోదు చేయించవలసి వచ్చిందో వివరణ అడిగారు. జరిగిన పొరపాట్లు వాస్తవమే ఒప్పుకున్నారు. మంత్రాలయం మండలం ఆర్డబ్ల్యుఎస్ ఏ ఈ అభివృద్ధి పనులను ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి కొన్ని పనులకు అక్రమంగా బిల్లులు వేయించుకునట్లు ఆయన తెలిపారు. కొన్ని వీధుల్లో సొంత నిధులతో పైపులైను వేయించుకుని పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ అక్రమంగా బిల్లులు చేసుకున్నట్లు డిఎల్‌పిఒ దష్టికి తెచ్చారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సర్పంచి ను వివరణ కోరగా వారు అందుకు మౌనం వహించారు. చాలాచోట్ల గ్రామంలో డ్రైనేజీ మురుగు వ్యవస్థ సరిగ్గా లేదని డీఎల్పీ దష్టికి తెచ్చారు. అందుకు ఆమె స్పందించి 15 రోజులకు ఒకసారి శుభ్రంగా ఉంచాలని ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి వేణుగోపాలన ఆదేశించారు. విచారంలో భాగంగా విలేకరులు ఆమెను ప్రశ్నించగా పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సమాచారం రికార్డుల్లో ఉన్న సమాచారం కొంతమేరకు సరిగ్గా లేదని తమ దష్టికి వచ్చిందని, పంచాయతీ కార్యదర్శి మహేష్ పై ఉన్నత అధికారులకు పూర్తి నివేదిక సమర్పిస్తానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పద్ధతి మార్చుకోకుంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒకానొక సమయంలో టిడిపి వైసిపికి చెందినవారు డిఎల్‌పిఒ ఎదుటే దూషించు కున్నారు. ఏది ఏమైనా అభివృద్ధి పనులపై తప్పుడు సమాచారం ఇచ్చిన మహేష్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఈ విచారణలో ఇఒఆర్‌డి ప్రభావతి, ఫోరం ఫర్ ఆర్టీఐ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప ఆరోపణలు ఎదుర్కొన్న పంచాయతీ కార్యదర్శి మహేష్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ వెంకటరాముడు , సర్పంచి సుజాత, గ్రామస్తులు హుసేని, యాగంటి ఈరన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకట్ రాముడు, బండ్రాళ్ల నరసింహులు, కురువ రఘు, బంగారయ్య, మోడల్ స్కూల్ హై స్కూల్ చైర్మన్ వెంకటేష్, చిదానంద జనసేన ఏసేబులు పాల్గొన్నారు.


ఫైళ్లను పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ నూర్జహాన్

సబ్‌స్టేషన్ పోస్టుల నియామకాల్లో మళ్లీ అక్రమాలు

- కోర్టును ఆశ్రయిస్తున్న అభ్యర్థులు

ప్రజాశక్తి - ఆలూరు



నియోజకవర్గంలోని హోళగుంద మండలం కోగిలతోట విద్యుత్ 33/11 కెవి సబ్ స్టేషన్లో ఆపరేటర్ పోస్టుల నియామకాలలో గందరగోళం నెలకొంది. గత ఏడాది 2024 ఫిబ్రవరి 17న కోగిలతోట విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఎస్ఈ ఉమాపతి ప్రారంభించారు. సబ్‌స్టేషన్‌లో ఉన్న 4 ఆపరేటర్ పోస్టుల కొరకు ఆలూరు అధికార పార్టీకి చెందిన అప్పటి ప్రజా ప్రతినిధి సిఫారసు మేరకు ట్రైనింగ్ క్రింద నియమించారు. అప్పటి ప్రజా ప్రతినిధిని తొలగించి కొత్తగా పార్టీ ఇంచార్జ్ గా నియమితులైన వారి సిఫారసు మేరకు కొత్తవారిని నియమించారు. నియమించిన వారు 9నెలలు విధులు నిర్వహించి ఈపిఎఫ్, ఇఎస్ఐ కూడ చెల్లించారు. వీరిలో ఒకరిది విద్యార్హత లేదు. ఇద్దరిది నకిలీ సర్టిఫికెట్ అని, నోటిఫికేషన్ లేకుండా నియామకాలు,నకిలీ సర్టిఫికెట్‌లతో చలామణి అని ప్రజాశక్తి వరుస కథనాలతో ఉన్నతాధికారులు స్పందించి విజయవాడ ప్రభుత్వ ఐటిఐ డైరెక్టర్ నకిలీ సర్టిఫికెట్లు అని 2024 నవంబర్ 18న ధ్రువీకరించడంతో వారిని తొలగించారు. ఆ స్థానంలో తొలగించిన వారి బంధువులను విద్యుత్ అధికారులకు సిఫారసు చేసి సబ్ స్టేషన్లో ఆపరేటర్ పోస్టులుగా ట్రైనింగ్ క్రింద నియమించారు. ఆలూరు డిఈఈ సంతోష్ కుమార్‌ని ప్రజాశక్తి వివరణ కోరగా ఎస్ఇ ఉమాపతి నలుగురిని విధుల్లోకి తీసుకోమన్నందుకు తీసుకున్నామని తెలిపారు.

స్పష్టత లేని నోటిఫికేషన్ ప్రకటన

గతంలో నోటిఫికేషన్ ఇవ్వకుండా నియామకాలు చేసిన శివ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ 2025 ఫిబ్రవరి 21న కోగిలతోట విద్యుత్ సబ్ స్టేషన్‌లో పని చేయుటకు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ లో పని చేయుటకు సిబ్బంది కావలెను అని ఐటిఐ ఎలక్ట్రికల్ విద్యార్హతతో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చివరి తేదీ 2025 ఫిబ్రవరి 27 అని పత్రిక ప్రకటనలో నోటిఫికేషన్ ప్రచురించారు. చాలామంది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కాల్ లెటర్ పంపించకుండా, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయకుండా, పోల్ టెస్టింగ్ నిర్వహించకుండా జిల్లా ఎస్ఇ,ఆదోని ఇఇ, కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో దరఖాస్తు తేదీ ముగిసిన 24 గంటల్లో అనగా 2025 ఫిబ్రవరి 28న ప్రస్తుతం సబ్ స్టేషన్‌లో ఉన్న ఆపరేటర్ లను నియమించారు.

హాస్యాస్పదంగా ఎస్ఇ సమాధానం

మంగళవారం ఆలూరు సబ్ స్టేషన్ కు తనిఖీలో భాగంగా వచ్చిన ఎస్ఇ ఉమాపతిని కొగిలతోట సబ్ స్టేషన్‌లో ఆపరేటర్ల నియామకాలపై ప్రజాశక్తి వివరణ కోరగా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ నియామకాలను ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, శివ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కలసి నియమించారని తెలిపారు. ఇందులో రాజకీయ వత్తిళ్లతో ముగ్గురిని మరియు రిటైర్డ్ విద్యుత్ సిఎండి సిఫారసు చేయగా నా ప్రమేయం తో ఒకరిని నియమించడం జరిగిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది

కోర్టును ఆశ్రయిస్తున్నాము

- షేకున్ బీ, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి



కోగిలతోట విద్యుత్ సబ్ స్టేషన్ లో అక్రమంగా ఆపరేటర్ నియామకాలు చేపట్టడంపై నిరుద్యోగులైన దరఖాస్తు దారులందరు కలసి కోర్టును ఆశ్రయిస్తున్నాము.

కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలి

- నగేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



కోగిలతోట సబ్ స్టేషన్‌లో ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆపరేటర్ పోస్టులను నకిలీ సర్టిఫికెట్‌తో అక్రమ నియామకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని గతంలో డిఆర్ఓ కు ఫిర్యాదు చేయగా నకిలీ సర్టిఫికెట్ ఉన్న వారిని తొలగించారే తప్ప వారిపై చర్యలు తీసుకోలేదు. మళ్లీ స్పష్టత లేని నోటిఫికేషన్ ప్రకటన ఇచ్చి అక్రమంగా నియమించిన కాంట్రాక్టర్ లైసెన్స్‌ను రద్దు చేసి, అధికారులపై చర్యలు తీసుకోవాలి.

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం, ఎఐటియుసి నాయకులు

ప్రజాశక్తి-దేవనకొండ : ఆర్‌డిటి సేవలు కొనసాగించేందుకు వీలుగా ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వీరశేఖర్, ఎఐటియుసి జిల్లా నాయకులు ఎం.నరసారావు మంగళవారం దేవనకొండలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కరువు పీడిత ప్రాంతాల్లో ఆర్డీటీ అందిస్తున్న సహాయాన్ని వారు గుర్తు చేశారు. ఆర్థిక సేవలు యధావిధిగా కొనసాగించాలి. ఆర్డీటీ పేద ప్రజలకు అందిస్తున్న ఆర్థిక సహాయం నిరంతరాయంగా కొనసాగాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ యొక్క ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఎ) రెన్యూవల్‌ను నిలిపివేయడాన్ని వారు ఖండించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ఆర్డీటీకి విదేశాల నుండి వచ్చే ఆర్థిక సహాయం కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరువు పీడిత ప్రాంతాల్లో ఆర్డీటీ ఒక కల్పతరువులాంటిదని తెలిపారు. ఆర్డీటీ విద్య, వైద్యం, గృహనిర్మాణం, జీవనోపాధి, మహిళా సాధికారత, దివ్యాంగుల సంక్షేమం వంటి అనేక రంగాల్లో విశేషమైన కృషి చేస్తోందని తెలిపారు. బత్తలపల్లి, కల్యాణదుర్గం, కనేకల్లులో ఆర్డీటీ నిర్వహిస్తున్న ఆసుపత్రుల ద్వారా వేలాది మంది పేదలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయం రాయలసీమ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం మండల సీనియర్ నాయకులు తిమ్మప్ప, సీఐటీయూ మండల కార్యదర్శి అశోక్, వ్యకాస మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా, ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీరశేఖర్

డిమాండ్ల సాధన కోసం కదిలిన కార్మికులు-

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి - ఆదోని

చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వేతనం పెంచాలని కోరుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు కదం తొక్కారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే ఏడో తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నామని డిమాండ్ నోటీసును మున్సిపల్ కమిషనర్ కృష్ణకు మంగళవారం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు సమ్మెకు వెళతామని నాయకులు స్పష్టం చేశారు ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు పీర సాహెబ్ ఉపాధ్యక్షుడు సోమన్న, ట్రెజరర్ హమీద్ హుసేన్ మాట్లాడారు మున్సిపాలిటీలో అత్యవసర విభాగమైనటువంటి నీటి సరఫరా, విద్యుత్ దీపాల కార్మికులకు కనీస వేతనం టెక్నికల్‌కు రూ.29,200, నాన్ టెక్నికల్‌కు రూ.24,500 అమలు చేయాలన్నారు. 15 సంవత్సరాల సర్వీసు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికుని కుటుంబానికి పదిలక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని దీర్ఘకాలిక జబ్బులు గురైన కార్మికులకు ప్రభుత్వము తరపున వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్సలు చేయించాలన్నారు. కార్మిక ఉద్యోగులకు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింప చేయించి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆప్కాస్ ఉద్యోగుల పదవి విరమణ 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. పదవీ విరమణ తర్వాత ఇతర ఉద్యోగులు మాదిరిగా గ్రాట్యూటీతో పాటు పదివేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మెలో కొనసాగుతామన్నారు. ఉద్యోగులు కర్రెప్ప, కైలాస్ రాజు, బాషా తదితరులున్నారు


కమిషనర్‌కు సమ్మెనోటీసు ఇసుత్న కార్మికులు

మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-ఆదోని రూరల్

డ్రస్సు మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మించుకుందామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోని పట్టణ కమిటీ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు వెంకటేష్ నాయకత్వంలో డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలు, ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లకు వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన యువ చైతన్య సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ యువత పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద పెద్ద మహా నగరాలలో పబ్బుల్లో రహస్యంగా దొరికే డ్రగ్స్ గంజాయి ఈరోజు ప్రతి వీధికి ప్రతి గ్రామానికి వచ్చాయన్నారు. యువత వీటి బారినపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత డ్రగ్స్ బారిన గంజాయి మత్తుపదార్థాల బారిన పడడానికి ప్రధాన కారణం ఉపాధి లేకపోవడమేనని అన్నారు. ప్రభుత్వాలకు యువత భవిష్యత్తుపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రంలోని కాళీ పోస్టులు భర్తీ చేయాలని కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయకపోతే యువతను చైతన్యం చేసి ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆదోని పట్టణ కమిటీని అభినందించారు. యువ చైతన్య యాత్రలో డివైఎఫ్ఐ నాయకులు సతీష్, మోహన్, నవీన్, సూరి, జమీర్, సూరి బాబు పాల్గొన్నారు.


సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న రాఘవేంద్ర

ఆదోని మున్సిపల్ చైర్మన్‌గా మహమ్మద్ గౌస్ బాధ్యతలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మున్సిపల్ చైర్మన్‌గా ముల్లా మహమ్మద్ గౌస్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ డైరెక్టరేట్ నుంచి వచ్చిన సర్కులర్‌ను మున్సిపల్ కమిషనర్ కృష్ణ మంగళవారం మహమ్మద్ గౌస్‌కు అందజేశారు మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో మహమ్మద్ గౌస్‌ను ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు సందీప్ రెడ్డి, ఫయాజ్, రఘునాథ రెడ్డి, చలపతి తదితరులు పూలమాల శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ముల్లా మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఆదోని ప్రజల అవసరతలు తీర్చడమే కాకుండా పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ అధికారుల సహకారంతో కృషి చేస్తామన్నారు. చైర్మన్ కావడానికి సహకరించిన వైసిపి అధిష్టానానికి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి, కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు.

పట్టు నిలుపుకున్న వైసిపి: ఎమ్మెల్సీ: మెజార్టీ లేకున్నా కూటమి ప్రభుత్వం వైసీపీని దింపి చైర్మన్లు అయ్యారని ఆదోనిలో మాత్రం వైసిపి మరోసారి పట్టు నిలుపుకుందని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వారు మాట్లాడారు వైసీపీ మద్దతు చైర్మన్ అయిన మాజీ చైర్మన్ బోయ శాంత చెప్పుడు మాటలు విని వైసిపిపై దుష్ప్రచారం చేసిందన్నారు. ఆమె భర్త సింహం నాగేంద్ర బిజెపిలో ఉంటూ ఎమ్మెల్యే మాటలు వింటూ తన భార్య చేత వైసిపి కౌన్సిలర్లను ఇబ్బందులు గురిచేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. పదవి తీసుకునే సందర్భంలో రెండున్నర ఏళ్ళు చైర్మన్‌గా కొనసాగి రాజీనామా చేయాలని ఒప్పంద మున్నా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే తమ మాటను లెక్కచేయకుండా సింహం నాగేంద్ర పెత్తనం చెలాయించే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పటికైనా చౌకబారు ప్రకటనలు మానుకొని ఆదోని అభివద్ధిపై దష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు బాలాజీ, ఇంతియాజ్, ఉస్మాన్, అశోక్, నాయకులు పాల్గొన్నారు.


బాధ్యతలు తీసుకున్న మున్సిపల్ చైర్మన్ ముల్లామహ్మద్ గౌస్

కర్ణాటక మద్యం తరలిస్తే నేరమే

కర్ణాటక మద్యం అమ్మిన తరలించిన చట్టరీత్యా నేరమని అలాంటి వారి పట్ల కఠినంగా ఉంటామని ఆదోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె సైదుల్ హెచ్చరించారు మంగళవారం స్వాధీనం చేసుకున్న మద్యాని,ఉపయోగించిన బైకును మీడియా ముందు ఉంచారు. సిఐ మాట్లాడారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్టులను బలోపేతం చేశామన్నారు. సిసి కెమెరాలు అమర్చి రాకపోకలను పర్యవేక్షిస్తున్నామన్నారు. బదినేహాల్ గ్రామానికి చెందిన కిందిగేరి ఈరన్న అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద 144 కర్ణాటక టెట్రా ప్యాకెట్స్ ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామన్నారు.

1న టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభం

- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు : బనవాసిలో మే 1న వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న టెక్స్ టైల్ పార్క్‌కు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఎమ్మిగనూరు ప్రభుత్వ అతిథి గృహంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం బనవాసి గ్రామంలో టెక్స్ టైల్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. తహశీల్దార్లు శేష ఫణి, శ్రీనివాసులు, కుమార స్వామి, మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజ రావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, కేటీ వెంకటేష్ జగదీష్ గుడికళ్ దేవదాసు పాల్గొన్నారు.



హక్కులు సాధించుకున్న రోజు మేడే: సిఐటియు

ప్రజాశక్తి - ఆస్పరి

కార్మికుల హక్కులను పోరాడి సాధించుకున్న రోజుగా మేడేను కార్మికుల ఘనంగా జరుపుకుంటారని సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. మంగళ వారం స్థానిక సుందరయ్య భవనంలో మండల గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మేడే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆటో, ఆశ, అంగన్వాడి, ఐకెపి, విద్యుత్,రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని మేడే జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు నాయకులు నాగరాజు ఏసన్న, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



పూడిక తీసిన కమిషనర్

ప్రజాశక్తి - ఆదోని

రోగాలు దరి చేరకుండా పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. మంగళవారం ఆదోని పట్టణంలోని రెండో వార్డు బాబాజీ పేటలో వార్డు ఇన్చార్జి తిమ్మప్పతో కలిసి కాలవలో దిగి చెత్త చెదారం తీసివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మానవ మనగడ సరైన మార్గంలో నడుస్తుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యావరణం కూడా అదుపులో ఉంటుందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించే దిశగా స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆదోని కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్నామన్నారు. చెత్తాచెదారాన్ని కాలువలో వేయకుండా బుట్టలను ఉపయోగించాలని స్థానికులకు అవగాహన కల్పించారు.

రైతుబజార్ ను వెంటనే పారంభించాలి

కెవిపిఎస్ నగర సహాయ కార్యదర్శి ఎం సి ఆనంద్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రైతుబజార్‌ను వెంటనే ప్రారంభించాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గత పదేళ్ల కిందట కల్లూరు ప్రాంత ప్రజల పోరాటాల ఫలితంగా కల్లూరు అర్బన్ 32వ వార్డ్, గంగావతి నగర్ ప్రాంతంలో 2017లోటిడిపి ప్రభుత్వం హయాంలో రైతుబజార్ నిర్మాణానికి శిలాఫలకం వేశారు. నేటికీ ఆ రైతు బజార్ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో మంగళవారం కెవిపిఎస్ 32వ వార్డ్ అధ్యక్షులు ఇ.రామాంజనేయులు ఆధ్వర్యంలో రైతుబజార్‌ను సందర్శించారు. నగర సహాయ కార్యదర్శి ఎంసి.ఆనంద్ మాట్లాడారు. రైతుబజార్ ఏర్పాటు కోసం అనేక పర్యాయాలు ఎమ్మెల్యేలు, నగర పాలక సంస్థ అధికారులు వ్యవసాయ మార్కెట్ యార్డు జాయింట్ డైరెక్టర్, ఎడిఎం, మార్కెట్ యార్డ్ కార్యదర్శిలను కలిసి విన్నవించినట్లు చెప్పారు. రైతుబజార్ పూర్తయి దాదాపు ఎనిమిది నెలలు కావస్తున్నా ఇంతవరకు రైతుబజార్ ప్రారంభించక పోవడంతో లక్షల రూపాయలు ప్రజాధనం వృథా అవుతుందని మండిపడ్డారు. రైతు బజార్ నిర్మాణం చేపట్టి, ఉపయోగంలో లేకుంటే ప్రయోజనం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని అన్నారు. రైతుబజార్ ప్రారంభించడం వల్ల చుట్టుప్రక్కల గ్రామాలు లక్ష్మీపురం, బస్తిపాడు, బొల్లవరం పందిపాడు, కల్లూరు కాలనీలు, ముజఫర్ నగర్, మాదిరాజు నగర్, గోవర్ధన్ నగర్, సుందరయ్య నగర్, కల్లూరు, చింతలముని నగర్, శరీన్‌నగర్ ప్రాంతాల్లోని ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. రైతులు పండించిన కూరగాయలు అమ్ముకోవడానికి రైతు బజార్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి, తక్షణమే రైతుబజార్ ప్రారంభించాలని, లేనిపక్షంలో స్థానిక ప్రజలను చైతన్యం చేసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తాం అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మహేష్, బీసన్న, రాజు, చిట్టిబాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న ఎంసి ఆనంద్ , తదితరులు

టిడిపి నేతలకు కలిసిన డిసిఎంఎస్ చైర్మన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్


కర్నూలు జిల్లా కో ఆపరేటివ్ మార్కెట్ సొసైటి చైర్మన్‌గా వై. నాగేశ్వరరావు యాదవ్‌ను నియమించినందుకు జిల్లా టిడిపి నాయకులను కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, పోలిట్ బ్యూరో సభ్యులు కెఇ.కృష్ణమూర్తి, జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్, మంత్రివర్యులు టిజి.భరత్, ఎన్ఎండి.ఫరూక్, బిసి.జనార్ధన్ రెడ్డి, ఎంపి బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీబిటి. నాయుడు, మాజీ ఎమ్మెల్సీ కె.ఇ. ప్రభాకర్, ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకండా నా వంతు కృషి చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. మాజీ కెడిసిసి చైర్మన్ ఎం. మల్లికార్జున రెడ్డి , కె.ఇ.ప్రభాకర్ ని వారి కార్యాలయంలో కృతజ్ఞతలు తెలిపారు.



రెండో రోజు కొనసాగిన ఆర్టీసీ ఉద్యోగుల దీక్ష

ప్రజాశక్తి-ఆదోని

దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఆర్‌టిసి ఉద్యోగులు చేపట్టిన దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకుంది ఆదోని పట్టణంలోనే ఆర్‌టిసి డిపో ముందు ఉద్యోగులు చేపట్టిన దీక్ష శిబిరానికి పలువురు మద్దతు తెలిపారు. నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ రీజినల్ రాష్ట్ర సభ్యుడు ఫక్రుద్దీన్ సందర్శించి మాట్లాడారు. ప్రయాణికుల సంఖ్య పెరిగిందని అనుగుణంగానే బస్సు సర్వీసులు పెంచాలన్నారు ఎలక్ట్రానిక్ బస్సులు ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ఉద్యోగులకు పనిభారం జరిగిందని వయస్సు రీత్యా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అపరిష్కృత సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. దీక్షలో డ్రైవర్ మల్లికార్జున, గోవిందు బాబు, సాహెబ్, శ్రీహరి, హనుమంతప్ప కూర్చున్నారు. కార్యక్రమానికి అసోసియేషన్ నాయకులు హరిబాబు లక్ష్మన్న ఆరోగ్యప్ప రామలింగప్ప షరీఫ్ బాలకష్ణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి -ఆలూరు:

పహల్గామ్ లో ఉగ్రదాడికి వ్యతిరేకంగా మంగళవారం ఆలూరు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో కోర్టు హాలులోన్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. దాడిలో మృతి చెందిన వారికి నివాళి అర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, షాకీర్ మాట్లాడుతూ పర్యాటకంలో ఉన్న భారత పౌరులపై ఉగ్రదాడి కండిస్తున్నామన్నారు. ఉగ్రవాదాన్ని హంతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు వాయు జీవోత్తమ రావు, మాదవకృష్ణ, వలి,ప్రసాద్ రావు, విజయ్ భాస్కర్, హెచ్ కె.రవి,తిమ్మయ్య, రాజేష్, ఈరన్న రావు, సురేంద్ర పాల్గొన్నారు.


విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



గడువులోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి


- హౌసింగ్ పిడి చిరంజీవి

ప్రజాశక్తి- దేవనకొండ

రాష్ట్ర ప్రభుత్వము జూన్ 16వ తేదీ నాటికి జిల్లాలో గృహ నిర్మాణాలు పూర్తి చేసే ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాన్ని లబ్ధిదారులతో పూర్తి చేయించాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవి సూచించారు. మంగళవారం దేవనకొండ మండల పరిషత్తు కార్యాలయంలో ఇంజనీరింగ్, హౌసింగ్ శాఖ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 11,700 గృహ నిర్మాణాల పూర్తి టార్గెట్ ఉందని ఇప్పటివరకు 5200 గృహాలు పూర్తి అయ్యావని మిగిలిన 6500 పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవనకొండ మండలంలో 397 గృహాలకు గాను 265 గృహాలు పూర్తయ్యాయని మిగిలిన132 గృహాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహాలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము బీసీ లబ్ధిదారులకు రూ 50,000, ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు రూ. 70000 అదనంగా ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకుని గృహాలు పూర్తి చేయాలన్నారు. సమావేశానంతరము గృహ నిర్మాణ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డి.ఈ మండల ఇన్చార్జి ఆదినారాయణ, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొలతల్లో తేడా వస్తే చర్యలు

- తూనికల కొలతలఇన్స్‌పెక్టర్ ఎం.శ్రీనివాసులు



ప్రజాశక్తి-కోసిగి : వినియోగదారులకు సరైన కొలతలతో సరుకులను వినియోగించాలని, కొలతల్లో తేడాలు వస్తే చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ (తూనికల కొలతల) ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం గ్రామంలో ఉన్న షాపులలో త్రాసులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. కాటలకు సంబంధించి ప్రతి ఏడాది ముద్ర ,అదేవిధంగా రాళ్ళ తక్కెడకు రెండు సంవత్సరాలకు ముద్ర వేయించుకోవాలన్నారు. వినియోగదారుల పట్ల వ్యాపారస్తులు గౌరవంగా మెలగాలన్నారు. త్రాసులు మరియు కొలతల్లో తేడాలు వచ్చిన మోసాలకు పాల్పడితే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఉన్న మటన్, చికెన్, కిరాణా తదితర షాపులకు వెళ్లి కొలతలను తనిఖీ చేశామన్నారు. మండలంలో ఉన్న వ్యాపారస్తులు 'మే' నెలలో నిర్వహించే క్యాంపులో తమ దగ్గర ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు, రాళ్లు, కౌంటర్ మిషన్స్, త్రాసులు, తూనికల కొలతలకు సంబంధించి ఏవైనా ముద్రలు వేయించుకోవాలన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ తనిఖీల్లో రిపేరర్ లతీఫ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.